**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12.09.2018.**

# మహిళను వేదించిన కేసులో నిందితునకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని **కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన** క్రైం నెం.**07/2016** సెక్షన్ **354(బి), 506, 509** ఐపిసి కేసులో నిందితుడైన కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, తమ్మలంపాడుకు చెందిన గుడిసే క్రీస్తు రాజు(42)పై ది.12.09.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు 3 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది. ఒక వేళ జరిమానా కట్టని పక్షంలో మూడు నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కంకిపాడు మండలం, తెన్నేరు గ్రామానికి చెందిన కాటూరి రాణి(45) ది.05.01.2016వ తేదిన కంకిపాడు మండలం, జగన్నాధ పురంలో దైవ ప్రార్ధన ముగించుకుని తెల్లవారు జామున 5 గంటల సమయంలో తన ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా మార్గమద్యంలో పై నిందితుడు ఆమెను అడ్డగించి తన చేతిన పట్టుకుని అసబ్యకరంగా ప్రవర్తించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితురాలు కాటూరి రాణి(45) కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన గుడిసే క్రీస్తు రాజు(42)ను కంకిపాడు పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా ఆరుగురు సాక్షులను విచారించి నేరం రుజువుకావడంతో ఏపిపి శ్రీమతి హిమబిందు గారి వాదనల మేరకు, 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరా ప్రియదర్శిని గారు ది.12.09.2018న నిందితునకు 3 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది. ఒక వేళ జరిమానా కట్టని పక్షంలో మూడు నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పునివ్వడం జరిగింది.

---xx---